Www.telanganasahithi.com

RNI:TELTEL/2015/64477

# తెలంగాణ సాహితి

TELANGANA SAHITHI TELUGU DAILY

తెలుగు దిన పత్రిక

PUBLISHED FROME : MAHABUBNAGAR

విలేకరులు కావలెను

తెలంగాణ సాహితి దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజం పట్ల ఆసక్తి ఉన్న యువతీయువకులు, రచన, అనుభవం ఉన్న వారెవరైనా విలేకరులుగా పనిచేయుటకు జిల్లా, తాలుక, మండలాల వారిగా కావలెను, మీ పూర్తి బయోడెటాతో మా కార్యాలయం లేదా ఫోన్ నంబర్‌లో సంప్రదించగలరు.

తెలంగాణ సాహితి

తెలుగుదినపత్రిక

Contact : 8247569876

సంపుటి : 02 | సంచిక : 92 | శుక్రవారం 19 - 07 - 2024 | ఎడిటర్ : | పేజీలు: 04 | వెల : 03/-

published Frome : Hyderabadh, vijayavada, karimnagar, chitur, khammam, warangal, nalgonda, rajamandri, visakapatnam, mahabub nagar, prakasham,nijam-




# రైతు రుణమాఫీతో సమర్ధత

# చాటుకున్న రేవంత్

హైదరాబాద్,జూలై18: ఏడు నెలలైనా రుణమాఫీ చేయలేదని బిఆర్ఎస్ నేతలు గగ్గోలు పెట్టారు. ఇంకెప్పుడు అన్నారు. రుణమాఫీ చేస్తే రాజీనామా చేస్తానని సిద్దిపేట ఎమ్మెల్యే హరీష్ రావు ప్రకటించారు. రైతులకు రెండు లక్షల రుణమాఫీ చేయడం అసాధ్యమని, ఈ విషయంలో రేవంత్ రెడ్డి యూటర్న్ తీసుకుంటారని బిఆర్ఎస్ నేతలు కెటిఆర్, హరీష్ రావులు బలంగా నమ్మారు. అందుకే రాజీనామా అంటూ డ్రామాలకు తెరలేపారు. ఎన్ని మార్గదర్శకాలు పెట్టి ఫిల్టర్ చేసినా సరే అమలు అసాధ్యమని అనుకున్నారు. ఎందుకంటే బీఆర్ఎస్ హయాంలో రూ. లక్ష రుణమాఫీ చేయడానికి కేసీఆర్ ఐదేళ్లు తంటాలు పడ్డారు. అయినా పూర్తిగా రుణమాఫీ చేయకుండానే ఎన్నికలకు వెళ్లారు. కేసీఆర్ వల్ల కానిది రేవంత్‌రెడ్డి వల్ల అవుతుందా అన్న లెక్కలు వేసుకున్నారు. ఇప్పుడు రుణమాఫీ అమలు ప్రకటన రావడంతో ఆ ఇద్దరు ఆందోళన చెందారు. అందుకే కొత్త రాగాలతో విమర్శలకు దిగుతున్నారు. మార్గదర్శకాలు సరిగా లేవని, అందరు రైతులకు అందడం లేదని, ఇంకా పలు కారణాలతో తమ సహజసిద్ధమైన ధోరణిలో విమర్శలను సంధించారు. ఒక మంచిపని చేస్తుంటే అభినందించాలి. లోటుపాట్లు ఉంటే చర్చించాలి. సహేతుకమైన సలహాలు ఇవ్వాలి. కానీ విపక్షమంటే విమర్శించడం అన్న పద్దతిలో బిఆర్ఎస్ నేతలు వ్యవహరిస్తున్నారు. అయినా రేవంత్ రెడ్డి మాత్రం.. రెండు లక్షల రుణమాఫీని ఆగస్టు పదిహేనో తేదీలోపు చేస్తామని హామీ ఇచ్చారు. ఆ మేరకు అమలు చేసేందుకు ఏర్పాట్లు చేసుకున్నారు. నిధులు లభ్యం కావడంతో ముందుగానే లక్ష రుణమాఫీ చేసేస్తున్నారు. గురువారం సాయంత్రం రైతుల ఖాతాల్లో రూ. లక్ష వరకూ జమ అవుతాయి. గురువారం ఏడు వేల కోట్ల రూపాయలను రేవంత్ రెడ్డి రైతుల ఖాతాల్లో జమ చేస్తున్నారు. నెలాఖరున లక్షన్నర లోపు.. వచ్చే ఆగస్టు పదిహేనులోపు రెండు లక్షల రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో రుణమాఫీని మిగతాది 2 లో...

# జగన్నాథ ఆలయంలో రాజకోట రహస్యం

## ఎన్నో విశేషాలకు నిలయం పూరీక్షేత్రం



భువనేశ్వర్,జూలై18: భారతీయ సంస్కృతిలో అదో అద్భుతం. అలాంటి పుణ్యక్షేత్రం ఇప్పుడు అపూర్వమైన భాండాగారాంతో ప్రపంచం దృష్టిని ఆకర్శిస్తోంది. రత్నభాండాగారాన్ని తెరిచి, రహస్య ప్రదేశాలకు తరలించారు. ఇందులో సొమ్ము ఎంతటి విలువ కలిగి ఉందో అన్నది చర్చగా మారింది. నిజానికి పూరీ క్షేత్రం అంతా అద్భుతమే. పౌరాణిక- చారిత్రిక ప్రాధాన్యం కలిగిన పుణ్యక్షేత్రం. పూరీ. ప్రపంచ ప్రసిద్ధిగాంచిన ఒకానొక దివ్యయాత్రా ధామం. అక్కడ విగ్రహం నుంచి ప్రసాదం వరకూ అంతా విశిష్టమే. ఆషాడ మాసంలో జరిగే జగన్నాథ రథయాత్ర మహిమ కూడా అలాంటిదే. మన సంస్కృతీ- సంప్రదాయాలకూ ఇక్కడి యాత్రకూ సంబంధమేంటి? జగన్నాథుడు దేవేరులతో కాక సోదర-సోదరీ మణులతో దర్శనమిస్తాడు ఎందుకు.. వైష్ణవాలయాల్లో పూరీ జగన్నాథ్ కి విశిష్ట స్తానముంది. ఆదిశంకరుల వారి దృష్టిలో ఈ క్షేత్రానికి విశేష ప్రాముఖ్యత వుంది. 17వ శక్తి పీఠంగా ఇక్కడి విమలాదేవి పూజలందు కుంటోంది. శివకేశవ తత్వానికి ప్రతీక. వైష్ణవ శక్తికి కేంద్రంగా భక్తుల నీరాజనాలందుకుంటోన్న వైభవ క్షేత్రం పూరీ. ప్రతి హిందువూ మిగతాది 2 లో...

# జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం

- రాషట్రంలో అరాచక శక్తులు రాజ్యమేలాయి
- హోంమంత్రి వంగలపూడి అనిత



అమరావతి,జూలై18: సైకో జగన్ పాలనలో శాంతిభద్రతలను.. ఎలా వాడుకున్నారో అందరికీ తెలుసునని హోంమంత్రి వంగలపూడి అనిత అన్నారు. కొన్ని అరాచక శక్తులు తమ ప్రభుత్వ హయాంలో అశాంతి సృష్టించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. చంద్రబాబు పాలనలో శాంతిభద్రతలు.. అదుపులో ఉంటాయని ప్రజలకు తెలుసునని అన్నారు. గత ఐదేళ్లలో టీడీపీ, బీజేపీ, జనసేన నేతలతో పాటు సాధారణ ప్రజలు కూడా ఇబ్బందులు పడ్డారని తెలిపారు. గత ఐదేళ్లుగా చంద్రబాబు, పవన్ వంటి నేతలకే ఇబ్బందులు ఎదురయ్యాయని అన్నారు. ప్రజలు ఇచ్చిన మద్దతును ఓర్చుకోలేక పోతున్నారని ధ్వజమెత్తారు. రెండు పార్టీల వ్యక్తులకు అప్పీల్ చేస్తున్నా మిగతాది 2 లో...

# పార్టీ సభ్యత్వం చేపట్టిన జనసేన

## లాంఛనంగా ప్రారంభించిన మంత్రి నాదెండ్ల



గుంటూరు,జూలై18: గురువారం నుంచి తెలంగాణతో పాటు ఆంధ్రప్రదేశ్‌లో పార్టీ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని జనసేన చేపట్టింది. తొమ్మిది లక్షల క్రియాశీల సభ్యత్వాన్ని సాధించడమే పార్టీ లక్ష్యంగా పెట్టుకున్నట్లు నాదెండ్ల మనోహర్ తెలిపారు. మంగళగిరి జనసేన కేంద్ర కార్యలయంలో జనసేన సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రారంభించారు. జనసేన సభ్యత్వం తీసుకున్న వారికి రూ.5 లక్షల బీమా సభ్యత్వంతో పాటు కుటుంబసభ్యులకు బీమా రక్షణ కల్పిస్తున్నారు. జులై 18 నుంచి 28 వరకు మిగతాది 2 లో...

# సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధికి కృషి

## విజయవాడ ఎంపీ కేసినేని చిన్ని



విజయవాడ,జూలై18: అందరూ సమిష్టి కృషితో పనిచేస్తూ జిల్లాను ఆదర్శవంతమైన జిల్లాగా తీర్చేదిద్దుకుందామని ఎంపీ కేశినేని శివనాథ్ తెలిపారు. నందిగామ నియోజకవర్గ అధికారిక సమీక్షా సమావేశంలో విజయవాడ ఎంపీ కేసినేని శివనాద్ (చిన్ని), ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎంపీ కేశినేని శివనాథ్ మాట్లాడుతూ... సమస్యలపై ఒకసారి మీ అందరితో మాట్లాడి తెలుసుకోవడమే ఈ సమావేశ ముఖ్య మిగతాది 2 లో...

# రుణమాఫీ నిధులను ఇతర అప్పులుకు వాడొద్దు

- నిర్దేశించిన లక్ష్యం మేరకే ఉపయోగించాలి
- బ్యాంకర్లకు డిప్యూటి సిఎం భట్టి సూచన
- రుణమాఫీపై బ్యాంకర్లతో సమీక్ష

మిగతాది 2 లో...



హైదరాబాద్,జూలై18: రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసే నిధులను రుణమాఫీకే వినియోగించా లని.. ఇతర అప్పులకు ఎట్టి పరిస్థితుల్లోనూ జమ చేయొద్దని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. ఈ విషయంలో రైతులను ఇబ్బంది పెట్టొద్దన్నారు. కేవలం వ్యవసాయ రుణాలను మాఫీచేస్తున్నందున వాటికే జమచేయాలన్నారు. వ్యవసాయశాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావుతో కలిసి ప్రజాభవన్‌లో బ్యాంకర్లతో ఆయన సమావేశం నిర్వహించారు. రైతు రుణమాఫీ దేశంలోనే చరిత్రాత్మక నిర్ణయమని చెప్పారు. రూ.2లక్షల రుణమాఫీ పథకం ద్వారా ఒకేసారి రూ.31వేల కోట్లు ఏ రాష్ట్రంలోనూ మాఫీ చేయలేదన్నారు. ఆగస్టు నెల దాటకముందే రుణమాఫీ కింద రూ.31వేల కోట్ల నిధులను విడుదల చేస్తాం. గురువారం సాయంత్రం 11 లక్షలకు పైగా రైతులకు రూ.6వేల కోట్లు విడుదల చేస్తున్నాం. ఈ నెలలోనే రెండో దఫా రూ.లక్షన్నర వరకు బకాయి ఉన్న రైతులకు, ఆ తర్వాత రూ.2లక్షల వరకు రుణాలకు నిధులు విడుదల చేస్తాం అన్నారు. రూ.2 లక్షలకు పైబడి రుణం ఉన్న రైతులతో బ్యాంకర్లు మాట్లాడి మిగిలిన

# ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పై కేసు

- రఘురామ ఫిర్యాదుతో హత్యయత్నం కేసు నమోదు
- ఉన్న ఆధారాలు సమర్పించినట్లు రఘురామ వెల్లడి



అమరావతి ,జూలై18: ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పై కేసు నమోదైంది. ఉండి ఎమ్మెల్యే రఘురామ కృష్ణంరాజు ఫిర్యాదు మేరకు గుంటూరు జిల్లా, నగరపాలెం పోలీసులు కేసు నమోదు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో సునీల్ సీఐడీ డీజీగా పని చేశారు. అప్పుడు ఎంపీగా ఉన్న రఘురామ కృష్ణంరాజును కస్టడీకి తీసుకున్న సమయంలో కొట్టడమే కాకుండా హత్యాయత్నం చేశారని, చిత్ర హింసలు పెట్టారని ఫిర్యాదు చేశారు. దీంతో మాజీ సీఐడీ సునీల్‌తోపాటు పలువురు అధికారులపై పోలీసులు పలు సెక్షన్లకింద కేసు నమోదు మిగతాది 2 లో...

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

## వాతావరణ శాఖ వెల్లడి

హైదరాబాద్,జూలై18: రానున్న నాలుగు రోజులపాటు తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు కురిసే అవకాశముందని వాతావరణ శాఖ వెల్లడించింది. దక్షిణ, పరిసర ఉత్తర బంగాళాఖాతంలో ఏర్పడిన అల్పపీడనం.. దాని అనుబంధ ఆవర్తనం మధ్య ట్రోపోస్పియర్ వరకు విస్తరించి ఎత్తుకు వెళ్లేకొద్ది నైరుతి దిశ వైపు వంగి ఉంది. రుతుపవన ద్రోణి ఈ రోజు కోట, గుణ, కళింగపట్నం మీదుగా వెళ్తూ మధ్య బంగాళాఖాతం వరకు సగటు సముద్ర మట్టానికి 1.5కి.మీ ఎత్తులో కొనసాగుతోంది. గాలి విచ్చిన్నతి ఈ రోజు 20 డిగ్రీల ఉత్తర అక్షాంశం గుండా సగటు సముద్ర మట్టానికి 3.1కి.మీ నుంచి మిగతాది 2 లో...

# శాంతిని అడ్డం పెట్టుకుని దేవాదాయ భూముల కాజేత

- అడ్డగోలుగా లీజులకు ఇచ్చేశారు
- విచారణ జరిపిస్తామన్న మంత్రి ఆనం



నెల్లూరు,జూలై18: దేవాదాయ భూములను ముఖ్యంగా విశాఖలో అప్పనంగా కాజేశారని, ఇష్టం వచ్చిన రీతిలో లీజుకు ఇచ్చారని రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి తెలిపారు. దేవాదాయ శాఖ అసిస్టెంట్ మిగతాది 2 లో...

www.telanganasahithi.com
తెలంగాణ సాహితి
TELANGANA SAHITHI TELUGU DAILY
శుక్రవారం 19-07-2024
తెలంగాణ సాహితి తెలంగాణ

# రైతు రుణమాఫీతో సమర్థత చాటుకున్న రేవంత్

రుణమాఫీని పూర్తి చేస్తామని ప్రకటించారు. గతంలో రుణమాఫీని ఎప్పుడు, ఎలా చేస్తారో చెప్పలేని వారు ఇప్పుడు విమర్శలు, అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. నిధుల సమీకరణపై స్పష్టమైన లక్ష్యంతో ఉండటంతో పూర్తి చేయడం పెద్ద కష్టం కాదని భావిస్తున్నారు. రెండు లక్షలు అంటే చిన్న మొత్తం కాదు. రైతు కుటుంబాలకు ఎన్నో సమస్యల పరిష్కారం చేస్తాయి. ఈ నిర్ణయంతో రేవంత్ రెడ్డి ఇమేజ్ అమాంతం పెరిగిందనే చెప్పాలి. కుటుంబాన్ని యూనిట్ గా తీసుకున్నప్పటికీ.. ఆ కుటుంబాల ప్రాతిపదకిగా రేషన్ కార్డునే చూస్తున్నారు. ఈ కారణంగా ఒకే కుటుంబం లో ఇద్దరు లబ్దిదారులు అయ్యే అవకాశం ఉండదు. చిన్నచిన్న సమస్యలు ఉన్నప్పటికీ మెజార్టీ రైతుల్లో .. రైతు కుటుంబాల్లో రేవంత్ రెడ్డికి సానుకూలత పెరుగుతుందని చెప్పాలి. సీఎంగా బాద్యతలు చేపట్టిన తర్వాత మూడు నెలల పాటు ఎన్నికల కోడ్ అమల్లో ఉండటంతో రేవంత్ ఏమీ చేయలేకపోయారు. మిగిలిన నాలుగు నెలల సమయంలో ఆయన ప్రజలకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకునే దిశగా కీలక అడుగులు వేస్తున్నారు. ఆర్థిక పరమైన సమస్యను సులువుగానే అధిగమిస్తున్నారు. కానీ ఆయన ఉద్యోగాల భర్తీ, పరీక్షల విషయంతో పాటు శాంతిభద్రతలు..ఇతర విషయాల్లో విమర్శలు ఎదుర్కొంటున్నారు. పరీక్షలను వాయిదా వేయాలని పట్టుబడుతున్న విద్యార్థుల డిమాండ్ వెనక ఎవరున్నారన్నది అందరికీ తెలిసిందే. మహిళలకు మహాలక్ష్మి పథకం కింద ఇస్తామన్న నగదు తో పాటు మరికొన్ని పథకాలు అమలు చేయాల్సి ఉంది. రుణమాఫీ చేయలేని బీఆర్ఎస్, బీజేపీ చెబుతూ వచ్చాయి. ఇప్పుడు అర్హుల్ని తగ్గించేశారని విమర్శలు గుప్పిస్తున్నారు. ధనవంతులకు రుణమాఫీ చేయకపోయినా వచ్చే వ్యతిరేకత ఏమీ ఉండదు. కానీ.. అర్హులైన వారికి అన్యాయం జరగనివ్వబోమని కాంగ్రెస్ సర్కార్ చెబుతోంది. మొత్తంగా అనేక సమస్యల మధ్య రేవంత్ రెడ్డి వ్యూహాత్మకంగా రుణమాఫీ అమలుతో సమర్థత చాటుకున్నారు.అప్పుల రాష్ట్రంగా ఉన్న తెలంగాణను గాడిలో పెట్టేందుకు సీఎం రేవంత్‌రెడ్డి ఆధ్వర్యంలోని మంత్రివర్గం నిరంతరం కృషి చేస్తోంది. సంక్షేమ పథకాలకు ముందస్తు ప్రణాళికతో నిధులు సమకూరుస్తోంది. రైతుల రుణమాఫీకి దాదాపు రూ.31వేల కోట్లు అవసరం ఉందని అంచనా ఉండగా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క పక్కా ప్రణాళికలతో ఏక కాలంలో రూ.2లక్షల రుణమాఫీ చేసేలా చర్యలు చేపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం రైతుల పక్షపాతి అని నిరూపించుకున్న ఘనత దక్కించుకున్నారు.

# జగన్నాథ ఆలయంలో రాజకోట రహస్యం

తన జీవితకాలంలో ఒక్కసారైనా దర్శించి తీరాలనుకునే ఒకానొక దివ్యధామం. చార్ ధామ్ క్షేత్రాల్లో అత్యంత ప్రధానమైంది.జగన్నాథ రథయాత్ర విశేషాల సమాహారం. అందులో ప్రతిదానికీ ఓ వైశిష్ట్యం వుంది. రథయాత్రలో జగన్నాథుని రథాన్ని 'నందిఘోష్' గా వ్యవహరిస్తారు. ఎరుపు, పసుపు రంగులతో చేయబడిన దివ్య వస్త్రాలతో అలంకరించబడిన ఈ రథం 45 అడుగుల ఎత్తు కలిగి ఉంటుంది. దీనికి పదహారు చక్రాలుంటాయి. బలభద్రుడి రథాన్ని 'తాళ్‌ధ్వజ్' పేరుతో పిలుస్తారు. ఎరుపు, ఆకుపచ్చ రంగులతో ఉన్న దివ్య వస్త్రాలతో దీన్ని అలంకరిస్తారు. దీని ఎత్తు 44 అడుగులు. తాళ ధ్వజ్ కు 14 చక్రాలు ఉంటాయి. అదేవిధంగా సుభద్రాదేవి రథాన్ని 'దర్ప దళన' అంటారు. ఈ రథానికి 12 చక్రాలుంటాయి. జగన్నాథుడు ఎన్ని ఆటంకాలనైనా దాటుకుని తన భక్తజనాన్ని కలుసుకోడానికి పెద్ద పెద్ద చక్రాలను రథానికి పూన్చుకుని అంగరంగ వైభవంగా వస్తాడు. అందుకే వాటికి 'జగన్నాథ రథచక్రాల్' అన్న పేరొచ్చింది. పూరీ జగన్నాథ ఆలయ గోపురపు అంచు మీద.. సుదర్శన చక్రం దర్శనమిస్తుంది. ఇది నారాయణ రూపంలో నాలుగోది. దీనిపై ఒక పసుపు జెండా ఎగురుతూ కనిపిస్తుంది. దీనిలోని ఎరుపు గుర్తు జగాన్నాథుడు ఆలయంలోనే వున్నాడని సూచిస్తుందని భావిస్తారు. పూరీ ఎంతటి ప్రసిద్ధ క్షేత్రమంటే, ఇప్పటి వరకూ ప్రతి హైందవ మతాచార్యుడూ ఈ క్షేత్ర దర్శనం చేశారు. ఒక్క మాధవాచార్యులు తప్ప.. ఈ క్షేత్రాన్ని ప్రముఖ ఆచార్యులందరూ దర్శించారు. ఆదిశంకరాచార్యులు ఇక్కడ గోవర్ధన మఠాన్ని స్థాపించారు. అలాగే రామానుజాచార్య, నింబర్కాచార్యలతో పాటు గుడియ వైష్ణవ మతానికి చెందిన అనేక మఠాలను ఇక్కడ చూడవచ్చు. శ్రీపాద వల్లభాచార్య కూడా పూరీని సందర్శించినప్పుడు.. ఇక్కడ తన భైఠకాన్ని ఏర్పరుచుకున్నారు. గురునానక్, కబీర్, తులసీదాస్ లు కూడా ఈ స్థలాన్ని దర్శించిన ఆధారాలున్నాయి. ఇలాంటి విశేషాలకు తోడు ఇప్పుడు రత్నభాండాగారం తోడయ్యింది. దానిని వెలికితీస్తే కోట్ల రూపాయల సంపద బయటకు వస్తుంది.

# జగన్ పాలనలో శాంతిభద్రతలు నిర్వీర్యం

అనవసరంగా చట్టాన్ని చేతుల్లోకి తీసుకోకూడదని అన్నారు. చట్టం ఎవరికైనా ఒక్కటే టీడీపీ, వైసీపీ నేతలు గుర్తించాలని అన్నారు.. పార్టీల కార్యకర్తలు సంయమనం పాటించాలని చెప్పారు. జగన్ రాష్ట్రపతికి, హోంమంత్రికి రాసే లేఖలో తన బాబాయ్ హత్య కేసు, డాక్టర్ సుధాకర్ హత్యలను ప్రస్తావించాలని అన్నారు. డ్రైవర్ సుబ్రమణ్యంను చంపి డోర్ డెలివరీ చేసిన కేసు సహా వివిధ ఘటనలను కూడా ప్రస్తావించాలని చెప్పారు. వైసీపీ ప్రభుత్వ హయాంలో పోలీసు వ్యవస్థ నిర్వీర్యమైందని విమర్శించారు. ఇప్పుడిప్పుడే పరిస్థితి మారుతోందని అన్నారు. దేనికైనా సమయం వస్తుందని అన్నింటిపైన చట్టపరంగా చర్యలు ఉంటాయని హెచ్చరించారు. చంద్రబాబు సీఎం అయ్యారంటేనే.. శాంతిభద్రతలు అదుపులో ఉన్నట్లు అని చెప్పారు. గతంలో దిశా యాప్‌ను మగవాళ్లతోనూ డౌన్‌లోడ్ చేయించారని గుర్తుచేశారు. అత్యాచార ఘటనల నియంత్రణకు పోలీసు, విద్యాశాఖలతో స్పెషల్ డ్రైవ్ చేపడతామని అన్నారు. గతంలో నేరస్తుడు దొరికినప్పుడు వేలిముద్రలు తీసుకుని అతను ఎన్ని కేసుల్లో నిందితుడిగా ఉన్నారో ఆరా తీసేవారని హోంమంత్రి అనిత పేర్కొన్నారు.

# పార్టీ సభ్యత్వం చేపట్టిన జనసేన



జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు కార్యక్రమం జరగనుంది. టీడీపీ, బీజేపీలతో కలిసి జనసేన కార్యకర్తలు పనిచేయాలని.. ప్రభుత్వ కార్యక్రమాలను ప్రజలకు వివరించాలని నాదెండ్ల పిలుపునిచ్చారు. ఎన్నికల ముందు పార్టీ వీడి వెళ్లిన వారిపై నాదెండ్ల పరోక్ష కామెంట్స్ చేశారు. వ్యక్తుల వల్ల పార్టీ నడవదని, వ్యక్తిగత ప్రయోజనాలతో ముందుకెళ్తే వారికే నష్టమని నాదెండ్ల మనోహర్ అన్నారు.

# సమిష్టి కృషితో జిల్లా అభివృద్ధికి కృషి

ఉద్దేశమని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అందరికీ తెలుసన్నారు. అయినా కూడా ఉన్న కొద్ది వనరులతో ఏ విధంగా పనిచేసుకోవాలి అన్నదానిపై చర్చించుకోవాలని తెలిపారు. భారీ మెజారిటీతో కూటమి ప్రభుత్వాన్ని ప్రజలు గెలిపించారని.. ప్రజల నమ్మకాన్ని ఒమ్ము చేయకుండా పనిచేద్దామని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అన్నారు. తప్పకుండా అందరూ కూడా ఏదైతే ప్రజలు నమ్మకంతో మంచి ఆశతో ఈ అధికారాన్ని ఇచ్చారో ఆ నమ్మకాన్ని ఒమ్ము చేయకూడదని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితులను అవగతం చేసుకొని ఏ విధంగా ముందుకు వెళ్లాలా అనేదానికి సమయం పడుతుందని .. ఈలోగా మౌలిక వసతులను చేసుకోవాల్సిన ఆవశ్యకత ఉందన్నారు. గత వైసీపీ ప్రభుత్వంలో ఉన్న ధోరణి వీడి అధికారులు జాగ్రత్తగా పనిచేయాలని సూచించారు. సీఎం చంద్రబాబు నాయుడు పాలన ఎలా ఉంటుందో అందరికీ తెలుసు జాగ్రత్తగా పనిచేయాలని ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య పేర్కొన్నారు.

# ఐపీఎస్ అధికారి పీవీ సునీల్ కుమార్ పై కేసు

సెక్షన్లకింద కేసు నమోదు చేశారు. మాజీ సీఐడీ చీఫ్ పివి సునీల్ కుమార్‌తో పాటు ఐదుగురిపై ఫిర్యాదు చేశాం. గత నెలలో చేసిన ఫిర్యాదు పై ఎఫ్ ఐ ఆర్ నమోదైంది. నా దగ్గర ఉన్న సమాచారాన్ని, ఆధారాలను ఎస్పీకి ఇవ్వటానికి వచ్చాను. ఎలాంటి ఆలస్యం లేకుండా విచారణ చేస్తామన్నారు. 307 కేసులో డీజీ స్థాయి అధికారులు, మాజీ సీఎం జగన్ ఉండటం ఇప్పటి వరకూ విచారణ జరగలేదు. హత్యాయత్నం కేసు నమోదైనప్పుడు అధికారులను సస్పెండ్ చేయాలి. ఈ కేసులో ఇప్పటి వరకూ ఇది చేయలేదు. కొద్ది రోజుల తర్వాత అయినా సస్పెండ్ చేస్తారని భావిస్తున్నాను. పీవీ సునీల్ కుమార్, ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్‌తో పోల్చితే నేనే దళిత బంధువును. దళితులపై దాడి జరిగినప్పుడు నేనే స్పందించాను. వాళ్ళెప్పుడూ స్పందించిన దాఖలాలు లేవు. కేసు నమోదైన వారందరిని అరెస్ట్ చేస్తారని నమ్ముతున్నాను. డీజీ స్థాయి అధికారులు కాబట్టే అరెస్టులో జాప్యం అవుతుందని భావిస్తున్నాను. అప్పటి గుంటూరు కలెక్టర్‌ను కూడా ప్రశ్నించాలి. డాక్టర్ శ్రీకాంతే అందుబాటులో ఉండాలని కలెక్టర్ ఎందుకు రాశాడో తేల్చాల్సి ఉంది. సాక్షిగా బోరుగడ్డ అనిల్ సంతకం తీసుకున్నారు. వీరంతా అప్పటికే సిద్ధంగా ఉన్నారంటే ఒక కుట్ర ప్రకారమే జరిగింది. నామీద రాజద్రోహం కేసు పెట్టారు' అని రఘురామ తెలిపారు. జగన్ ప్రభుత్వ హాయంలో తనపై జరిగిన కస్టోడియల్ టార్చర్‌పై గుంటూరు ఎస్పీకి రఘురామకృష్ణంరాజు ఫిర్యాదు చేశారు. తనపై పోలీస్ కస్టడీలో జరిగిన హత్యాయత్నానికి బాధ్యులుగా సీఐడీ మాజీ చీఫ్ సునీల్ కుమార్, ఇంటిలిజెన్స్ చీఫ్ సీతారామంజనేయులు, మాజీ సీఎం వైఎస్ జగ్మోహన్ రెడ్డి, అప్పటి సీఐడీ, అడిషనల్ ఎస్పీ విజయ్ పాల్‌లపై కేసు నమోదైంది. తనకు అయిన గాయాలపై కోర్టుకు గుంటూరు జీజీహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి తప్పుడు నివేదిక ఇచ్చారని ఫిర్యాదు చేశారు. జగన్ రెడ్డిని విమర్శిస్తే తనను చంపేస్తానని సునీల్ కుమార్ తనను బెదిరించారని కూడా రఘురామ తన ఫిర్యాదులో పేర్కొన్నారు. ఆయన ఫిర్యాదు మేరకు గుంటూ జిల్లా పోలీసులు కేసు నమోదు చేశారు

# శాంతిని అడ్డం పెట్టుకుని దేవాదాయ భూముల కాజేత

కమిషనర్ కె.శాంతిని అడ్డం పెట్టుకుని వైఎస్సార్ కాంగ్రెస్ పార్టీ సీనియర్ నేత, రాజ్యసభ సభ్యులు విజయసాయిరెడ్డి భూములు కాజేశారని అన్నారు. ఆమెపై వచ్చిన ఆరోపణలపై కమిషనర్ స్థాయి అధికారులు విచారణ చేసి సస్పెండ్ చేశాం. వైసీపీ ప్రభుత్వం అధికారంలో ఉండే ఉంటే సస్పెన్షన్ కు జరిగేది కాదేమో. ఆమెకు రాజకీయ నేతలతో సంబంధాలు ఉన్నాయి. విధి నిర్వహణలో అవినీతికి పాల్పడ్డారు. విజయవాడలో విల్లా కొనుక్కోవాలని కమిషనర్‌కు అనుమతి కోసం దరఖాస్తు చేసింది. అందుకు కమిషనర్ అనుమతి ఇవ్వలేదు.అపార్ట్‌మెంట్ కొనుగోలుకు అనుమతించారు. విశాఖపట్నంలో విజయసాయిరెడ్డి చేసిన రెవెన్యూ దండాలు రెవెన్యూ న్యాయవాది సుభాష్ ..శాంతిల పాత్ర ఉందని మాకు సమాచారం అంది. ప్రభుత్వ భూములతో పాటు దేవాదాయ శాఖ భూములను కూడా.. అక్రమంగా కొల్లగొట్టారని ఆరోపణలు ఉన్నాయి. వీటిపై కూడా విచారణ చేస్తున్నాం. దేవాదాయ శాఖ భూములను 99 సంవత్సరాల లీజుకు కూడా ఇచ్చారు. నివేదికలు వచ్చిన తర్వాత ముఖ్యమంత్రి చంద్రబాబు అనుమతితో తదుపరి చర్యలు తీసుకుంటాం' అని మంత్రి ఆనం రామనారాయణరెడ్డి పేర్కొన్నారు. దేవదాయ శాఖలోని ఉద్యోగిణి శాంతితో సంబంధం ఆరోపణలపై విజయసాయిరెడ్డి వివరణ ఇచ్చారు. సామాజిక మాధ్యమాల్లో ఈ విషయంపై విపరీతమైన చర్చ జరుగుతుండగా.. ఈ ఆరోపణలను నిరాధారమైనవని విజయసాయి రెడ్డి కొట్టిపారేశారు. రెండు రోజుల క్రితం మీడియాకు పలు విషయాలు వెల్లడించారు. ఆ సమయంలో టీడీపీ నేతలను విమర్శించారు. తాజాగా విజయ సాయిరెడ్డి వ్యాఖ్యలపై రాష్ట్ర దేవాదాయ శాఖ మంత్రి రామనారాయణరెడ్డి తీవ్ర విమర్శలు చేశారు. ఎన్నికల ముందు ఎ2 గురించి నేను చెప్పాను. ఆయన తండ్రి కూడా ఎ2నే. ఆయన ఒక హత్య కేసులో ముద్దాయిగా ఉన్నారు. ఎ2గా ఉంటే బాగుండదని ఎ1గా మారేందుకు విశాఖపట్నంలో పలు కార్యక్రమాలు చేశారు. ట్విట్టర్ బాబాయిని ట్విట్టర్ తాతయ్య చేసి ఎ1గా ముద్ర వేశారు. ఇలాంటి దుర్మార్గపు నాయకులు మనకు అవసరమా..?ఐదేళ్లలో దురాగతాలు చేశారు. నెల్లూరు ప్రజలు ఓడించి మంచి పని చేశారు. పాత్రికేయ సమావేశంలో తన మీద నిందలు వేసిన వారి గురించి మాట్లాడకుండా మీడియా గురించి బూతులు తిట్టారు. మంత్రి నారా లోకేష్, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్‌ల గురించి ట్వీట్లు చేశారు. అప్పుడు కుటుంబ విలువలు గుర్తుకు రాలేదా..? శాంతి అనే ఉద్యోగి దేవదాయా శాఖలో సహాయ కమిషనర్‌గా ఉంది. ఆమె ఇప్పటికే సస్పెన్షన్‌లో ఉంది. 2019లో సర్వీస్ కమిషన్ ద్వారా ఎంపికైంది. ఆమెకు విశాఖలో పోస్టింగ్ ఇచ్చారు' అని మంత్రి ఆనం రామానారాయణ రెడ్డి తెలిపారు.

విలేకరులు కావలెను

తెలంగాణ సాహితి దినపత్రిక నందు పనిచేయుటకు జర్నలిజం పట్ల ఆసక్తి ఉన్న యువతీయువకులు, రచన, అనుభవం ఉన్న వారెవరైనా విలేకరులుగా పనిచేయుటకు జిల్లా, తాలుక, మండలాల వారిగా కావలెను, మీ పూర్తి బయోడెటాతో మా కార్యాలయం లేదా ఫోన్ నంబర్‌లో సంప్రదించగలరు.

తెలంగాణ సాహితి
తెలుగుదినపత్రిక

Contact : 8247569876

# రుణమాఫీ నిధులను ఇతర అప్పులకు వాడొద్దు

మొత్తాన్ని రికవరీ చేసుకోవాలి. ప్రభుత్వం మంజూరు చేసే రూ.2లక్షలు కలిపి మొత్తంగా ఏ రైతూ రుణ బకాయి ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. అధికారంలోకి వచ్చేముందు పీసీసీ అధ్యక్షుడిగా రేవంత్‌రెడ్డి, సీఎల్పీ నేతగా నేను రైతు రుణమాఫీ గ్యారంటీ కార్డుపై సంతకం చేసి ప్రచారంలోకి వెళ్లాం. ఇచ్చిన మాటకు కట్టుబడి తూచా తప్పకుండా రైతు రుణమాఫీని అమలు చేసి చూపిస్తున్నాం అని అన్నారు. రూ.31వేల కోట్ల నిధులను 40లక్షల బ్యాంకు ఖాతాల్లో రాష్ట్ర ప్రభుత్వం జమ చేస్తుంది. దేశ బ్యాంకింగ్ రంగంలో ఇంత పెద్ద మొత్తంలో ఒకేసారి రికవరీ కావడం ఓ చరిత్ర. కార్పొరేట్ బ్యాంకింగ్‌లోనూ ఇంతలా ఒకేసారి జరగలేదు. రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం.. బ్యాంకింగ్ వ్యవస్థకు పెద్ద ప్రోత్సాహం. రైతుల తరహాలోనే బ్యాంకర్లు కూడా పండుగ చేసుకోవాలి. వ్యవసాయరంగ అభివృద్ధి కోసం భవిష్యత్తులో ఎన్నో కార్యక్రమాలను రాష్ట్ర ప్రభుత్వం తీసుకురాబోతోంది. రైతు రుణమాఫీ కింద వచ్చిన నిధులను బ్యాంకర్లు జమ చేసుకొని.. భవిష్యత్తు అవసరాల కోసం రైతులకు వెంటనే రుణాలు మంజూరు చేయాలి. రుణాలు ఇచ్చే విషయంలో ఎక్కడా అశ్రద్ధ చూపొద్దు. లీడ్ బ్యాంకు పెద్దన్న పాత్ర పోషించాలని భట్టి విక్రమార్క సూచించారు.

# తెలంగాణ వ్యాప్తంగా భారీ వర్షాలు

5.8కి.మీ ఎత్తు మధ్యలో కొనసాగుతూ ఎత్తుకు వెళ్లే కొద్దీ దక్షిణం వైపు వంగి ఉంది. ఈ ప్రభావంతో రాష్ట్రంలో నాలుగురోజులపాటు వర్షాలు కురిసే అవకాశముంది. గురువారం, శుక్రవారం రాష్ట్రంలో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు కురుస్తాయని వాతావరణశాఖ తెలిపింది. గురువారం భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడే అవకాశముంది. దీంతో ఆ రెండు జిల్లాలకు అధికారులు రెడ్ అలర్ట్ హెచ్చరికలు జారీ చేశారు. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల, నిజామాబాద్, జగిత్యాల, రాజన్న సిరిసిల్ల, నల్గొండ, జనగాం, సిద్ధిపేట, యాద్రాద్రి భువనగిరి, రంగారెడ్డి, హైదరాబాద్, మేడ్చల్ మల్కాజిగిరి, వికారాబాద్, సంగారెడ్డి, మెదక్, కామారెడ్డి, మహబూబ్‌నగర్, నాగర్ కర్నూల్, నారాయణపేట జిల్లాల్లో ఉరుములు, మెరుపులతో కూడిన భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశముండటంతో ఆయా జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ అయ్యాయి. శుక్రవారం ములుగు, భద్రాద్రి కొత్తగూడెం, ఖమ్మం, మహబూబాబాద్ జిల్లాల్లో అతి నుంచి అత్యంత భారీ వర్షాలు పడనున్నట్లు వాతావరణశాఖ తెలిపింది. దీంతో ఈ నాలుగు జిల్లాలకు రెడ్ అలర్ట్ ప్రకటించింది. కుమరంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల కరీంనగర్, పెద్దపల్లి, జయశంకర్ భూపాలపల్లి, వరంగల్, హన్మకొండ జిల్లాలకు ఆరెంజ్ హెచ్చరికలు జారీ చేసినట్లు హైదరాబాద్ వాతావరణ కేంద్రం వెల్లడించింది.

# 180 మంది విద్యార్థులు ఒక్కరే టీచరు!



**తెలంగాణ సాహితి జూలై19 నారాయణపేట//:** మాగనూరు (%వీ%) మందిపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో 180 మంది విద్యార్థులకు ఒకే టీచర్ ఉన్నారు. గతంలో ముగ్గురు ఉపాధ్యాయులు ఉండగా తాజా బదిలీల్లో ఇద్దరు వేరే పాఠశాలలకు బదిలీ అయ్యారు. అయితే ఒక ఉపాధ్యాయురాలిని రిలీవ్ చేయకపోవడంతో ఈనెల 6 నుంచి సెలవులో వెళ్లారు. టీచర్లు లేకపోవడంతో 8వ తరగతి చదివే 30 మంది విద్యార్థులను పక్కనే ఉన్న వడ్వాట్ జడ్పీ పాఠశాలకు టీసీ ఇచ్చి పంపించారు. ప్రస్తుతం 7 తరగతులకు చెందిన 180 మందికి సరిత అనే టీచర్ ఒక్కరే పాఠాలు బోధిస్తున్నారు

# సాధారణ ప్రసవాలు చేసిన నర్సులకు ప్రోత్సాహకాలు

**తెలంగాణ సాహితి జూలై19 హైదరాబాద్//:** ప్రభుత్వ ఆసుపత్రుల్లో సాధారణ ప్రసవాలను ప్రోత్సహించడంతోపాటు పుట్టిన వెంటనే శిశువులకు తల్లిపాలు పట్టించడంలో ప్రత్యేక చొరవ తీసుకుంటున్న నర్సులు, నర్సింగ్ ఆఫీసర్లకు రాష్ట్ర ప్రభుత్వం ప్రోత్సహకాలను ప్రకటించింది. సంవత్సరానికి 100 సాధారణ ప్రసవాలను చేసిన వారికి ప్రోత్సహకాలను అందిస్తున్నట్లు ప్రత్యేక సర్క్యులర్ ను జారీ చేసింది. ఇందుకు రాష్ట్రంలోని 35 ప్రభుత్వ ఆసుపత్రుల్లో పనిచేస్తున్న నర్సింగ్ స్టాఫ్ కు ఇన్సెంటివ్స్ ను విడుదల చేసింది. పుట్టిన వెంటనే తల్లిపాలను పట్టించిన నర్సులకు ప్రతి శిశువుకు రూ.200 ప్రోత్సాహకంగా ప్రకటించింది. 92 డెలివరీ పాయింట్ల ప్రాతిపదికన ప్రోత్సహకాలను వెంటనే విడుదల చేయాలని రాష్ట్ర కుటుంబ సంక్షేమశాఖ కమిషనర్ ఆర్వీ కర్ణన్ ఆదేశాలు జారీ చేశారు.

# ఉమ్మడి మహబూబ్ నగర్ జిల్లా వార్తలు

## ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ ను సన్మానించిన షాద్ నగర్ ముదిరాజ్ నాయకులు

తెలంగాణ సాహితి (షాద్ నగర్ )జులై 18. ఇటీవలే ఎన్నికైన ముదిరాజ్ కార్పొరేషన్ చైర్మన్ బొర్రా జ్ఞానేశ్వర్ ముదిరాజు గారిని షాద్ నగర్ తాలూకా ముదిరాజ్ సంఘం సభ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. వారికి పూలే బొకే మరియు శాలువా పూలమాలతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో తాలూకా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు మంగ వెంకటేష్ ముదిరాజ్, గౌరవ అధ్యక్షులు అంచరాములు, అందే పైలయ్య, చింతగూడెం అంజయ్య, షాద్నగర్ తాలూకా ముదిరాజ్ యువత అధ్యక్షులు శ్రీధర్ వర్మ ముదిరాజ్ , కార్యవర్గ సభ్యులు నల్లమోని శ్రీధర్ ముదిరాజ్, విట్యాల శ్రీకాంత్ ముదిరాజ్,కేశంపేట



మండల్ అధ్యక్షులు శనముని శ్రీశైలం ముదిరాజ్ ,రంగారెడ్డి జిల్లా ఫిషరింగ్ ఉపాధ్యక్షుడు తుమ్మల గోపాల్ ముదిరాజ్ , మంగ మధు ముదిరాజ్ నందిగామ మండల అధ్యక్షుడు మెకం రాజు, కొత్తూరు మండల అధ్యక్షులు రామకృష్ణ ముదిరాజ్, మల్లేష్ పోలేమోని, శీను విట్యాల, అజయ్ వర్మ ,వీరితోపాటు పెద్దలు రంగారెడ్డి జిల్లా ముదిరాజ్ సంఘం అధ్యక్షులు దీపం మల్లేష్, గౌరవ సభ్యులు సురేష్, కృష్ణయ్య, తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు కార్యక్రమంలో పైలయ్య, విట్యాల శ్రీకాంత్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ నిరంతరం ముదిరాజుల ప్రయోజనాలకు పాటుపడుతున్న ప్రతి ఒక్కరికి ఒక దిక్సూచిగా ప్రతి ఒక్క ముదిరాజు ఎదిగేందుకు మన ఒక వారధిగా నిలబడి సహాయ సహకారాలు అందిద్దామని అన్నారు. ముదిరాజుల ఐక్యతతో ముందుకెళ్ళినప్పుడే భవిష్యత్తు తరాలు దిక్సూచిగా నిలుస్తామని అన్నారు. ఈ సందర్భంగా చైర్మన్ గా ఎన్నికైన జ్ఞానేశ్వర్ ని ఘనంగా సన్మానించారు

## ఘనంగా మొహరం వేడుకలు.!

### భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు పాల్గొన్న ప్రజలు.!





తెలంగాణ సాహితి (షాద్ నగర్) జులై 18. మొహర్రం సందర్భంగా రంగారెడ్డి జిల్లా ఫరూఖ్ నగర్ మండల బూర్గుల గ్రామంలో మొహర్రం వేడుకలు ఘనంగా నిర్వహించారు. భక్తిశ్రద్ధలతో పీర్ల ఊరేగింపు కార్యక్రమంలో పెద్ద ఎత్తున నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గ్రామ ప్రజలు నాయకులు తదితరులు పాల్గొన్నారు. కుల మతాలకతీతంగా రాత్రంతా మొహరం వేడుకలు ఘనంగా జరుపుకొని మసీదుల్లో ప్రత్యేకంగా అలంకరించిన పీర్లను గ్రామంలో భక్తులు పూలదట్టిలు సమర్పించారు. గ్రామంలో మహిళలు ఆటపాట్లతో సందడి చేశారు. హిందువులు ముస్లింలు కలిసికట్టుగా పీర్ల ఎదుట డప్పుల చప్పుడులతో ఆడి పాడిన అలైబలై కార్యక్రమం భక్తులను ఆకట్టుకుంది. మొహర్రం వేడుకలో భాగంగా పీర్ల సవారితో గ్రామ వీధుల్లోకి భక్తులు దారి పొడవునా నీరు పోసి మొక్కులు తీర్చుకునారు

## పెద్దవాగు వరద ఉధృతి పై ప్రజలను అప్రమత్తం చేయండి

- అధికారులకు మంత్రి పొంగులేటి ఆదేశం
- భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు ఫోన్
- ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా చూడాలని ఆదేశం
- ఏపీ ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని అభయం



**తెలంగాణ సాహితి జూలై19 హైదరాబాద్://** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అశ్వారావుపేట నియోజకవర్గంలోని పెద్దవాగు గేట్లు ఎత్తడంతో దిగువ భాగం, లోతట్టు ప్రాంతాల్లో భారీగా వరద నీరు చేరిందని, ప్రజలకు ఎలాంటి నష్టం జరగకుండా తక్షణమే రక్షణ చర్యలు చేపట్టాలని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రివర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి అధికారులను ఆదేశించారు. . గురువారం ఆయన హైదరాబాద్ నుంచి భద్రాద్రి కొత్తగూడెం కలెక్టర్, ఎస్పీలకు స్వయంగా ఫోన్ చేసి అక్కడి పరిస్థితిపై పూర్తి వివరాలు తెలుసుకున్నారు. నీటిపారుదల శాఖ, ఇతర అధికారులు, యంత్రాంగాన్ని అప్రమత్తం చేసి ఎక్కడా ఇబ్బంది తలెత్తకుండా నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. నారాయణపురం, ప్రమాదం తలెత్తే లోతట్టు ప్రాంతాల్లోని వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలని అన్నారు. ఆంధ్రా పరిధి కూడా ఉండడంతో అక్కడి ప్రభుత్వంతో కూడా మాట్లాడతానని, పెద్దవాగు వరద ఉధృతితో ఎక్కడా ప్రజలకు ఇబ్బంది తలెత్తకుండా చూడాలని అధికారులను ఆదేశించారు.

## తెలంగాణలో వ్యవసాయం దండగ కాదు పండగ: సీఎం రేవంత్ రెడ్డి



**తెలంగాణ సాహితి జూలై19 హైదరాబాద్ ప్రతినిధి//:** నేటి నుంచి రైతు రుణమాఫీ ప్రక్రియ ప్రారంభం కానుంది. మొదటి దశలో సాయంత్రం 4 గంటలకు రూ.లక్ష వరకు రుణాలు ఉన్న 11.42 లక్షల మంది రైతుల ఖాతాల్లో ప్రభుత్వం నేరుగా రూ.7 వేల కోట్లు జమ చేయ నుంది. ఇందుకు సంబంధించి వ్యవసాయ, ఆర్థిక శాఖలు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశాయి. వ్యవసాయ శాఖ కార్యాలయంలో అధికారు లు ట్రయల్స్ కూడా నిర్వహించారు. ఇవాళ సాయంత్రం 4 గంటలకు రుణమాఫీకి గడువు విధించిన ప్రభు త్వం.. ప్రక్రియ పూర్తికాగానే రైతుల వేదికల వద్ద వ్యవ సాయం దండగ కాదు పండగల సంబురాలు నిర్వహించాలని నిర్ణయించింది. రుణమాఫీ నిధులను విడుదల చేసిన అనంతరం సీఎం రేవంత్ రెడ్డి ఆన్‌లైన్ ద్వారా రైతులతో మాట్లాడ నున్నారు. అనంతరం రైతువేదికలో ఎమ్మెల్యేలు, స్థానిక ప్రజాప్రతినిధులతో కలసి వేడుకలు నిర్వ హిస్తారు. ఇందుకు సంబంధించి స్థానిక అధికారులు ఇప్పటికే ఏర్పాట్లను పూర్తి చేశారు. ప్రతి గ్రామం నుంచి రైతుల ను తరలించేందుకు ఏర్పా ట్లు చేశారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, ఎంపీలు, ఎమ్మెల్సీలు ఆయా నియోజ కవర్గాల్లో రుణమాఫీ ప్రచారంలో పాల్గొంటారు

## దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయం

- రుణమాఫీతో రైతుల్లో ఆనందోత్సవాలు
- బృహత్తర కార్యక్రమాలన్ని కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యం
- జిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్
- ఇది సువర్ణ అక్షరాలతో లిఖించదగిన రోజు
- నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్



**తెలంగాణ సాహితి జూలై19** ఖమ్మం జిల్లాలో లిజిల్లా కాంగ్రెస్ కమిటీ అధ్యక్షులు పువ్వాళ్ళ దుర్గాప్రసాద్ నగర కాంగ్రెస్ కమిటి అధ్యక్షులు మహమ్మద్ జావేద్ రైతు రుణమాఫీ దేశ చరిత్రలోనే చారిత్రాత్మక నిర్ణయమని డిసిసి అధ్యక్షులు పువ్వాల దుర్గాప్రసాద్ స్పష్టం చేశారు. రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ సందర్భంగా బుధవారం జిల్లా కాంగ్రెస్ కార్యాలయం సంజీవరెడ్డి భవనంలో సంబరాలు నిర్వహించారు. అందులో భాగంగా నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ తో కలిసి ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి చిత్రపటాలకు పాలభిషేకం చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ... పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ వరంగల్ డిక్లరేషన్ లో ఇచ్చిన మాట ప్రకారం కాంగ్రెస్ ప్రభుత్వం రైతు రుణమాఫీ చేసి కాంగ్రెస్ ఇచ్చిన మాట నెరవేరుస్తుందని మరో మారు నిరూపించిందని తెలిపారు. 10 సంవత్సరాలు రాష్ట్రంలో అధికారం చలాయించిన బీఆర్ఎస్ కనీసం లక్ష రూపాయల రుణమాఫీ చేయకుండా ధనికంగా ఉన్న రాష్ట్రాన్ని 7లక్షల కొట్ల రూపాయల అప్పుల పాలు చేసిందని విమర్శించారు. అప్పుల్లో ఉన్నా కూడా ఎన్నికల మ్యానిఫెస్టోలో ప్రకటించిన విధంగా ఆరు గారెంటీలను అమలు చేస్తూ రైతు రుణమాఫీ చేయడం ప్రజా ప్రభుత్వం లక్షణం కాదా అని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలోనే దేశవ్యాప్తంగా 71 కోట్ల రైతు రుణమాఫీ చేసిన చరిత్ర ఉందని అలాంటిది చిన్న రాష్ట్రం అయిన తెలంగాణ లో 31 కోట్ల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చారిత్రాత్మక ఘట్టమని తెలిపారు. ఇంతటి బృహత్తర కార్యక్రమాన్ని ప్రతిపక్షాలు అభినందించాల్సింది పోయి ప్రభుత్వం పై అక్కరకు రాని విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. దేశానికి స్వాతంత్రం తేవడం, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర ఏర్పాటు చేయడం, రెండు లక్షల రూపాయల రైతు రుణమాఫీ చేయడం చూస్తుంటే బృహత్తర కార్యక్రమాలన్నీ ఒక కాంగ్రెస్ పార్టీతోనే సాధ్యమవుతుందని దీమా వ్యక్తం చేశారు. ఇంతటి గొప్ప కార్యక్రమానికి శ్రీకారం చుట్టిన, రాహుల్ గాంధీ కి, సోనియా గాంధీకి , మల్లిఖార్జున్ ఖర్గెకు డైనమిక్ లీడర్ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కి, డిప్యూటీ ముఖ్యమంత్రి భట్టి విక్రమార్కకు, జిల్లా నుండి ప్రాతినిధ్యం వహిస్తున్న మాత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగేటి శ్రీనివాసరెడ్డికి, ప్రజా ప్రతినిధులకు జిల్లా కాంగ్రెస్ కమిటీ తరఫున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. అనంతరం నగర కాంగ్రెస్ అధ్యక్షులు మహమ్మద్ జావేద్ మాట్లాడుతూ.. రైతు రుణమాఫీని సువర్ణ అక్షరాలతో లిఖించదగిన విషయమని అన్నారు. ఇది కచ్చితంగా ప్రజా ప్రభుత్వమని రైతు సాధించిన విజయమని అన్నారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా రైతుల్లో హర్షత్ రేఖాల వ్యక్తం అవుతున్నాయని, రైతులు సంబరాలు చేసుకుంటున్నారని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ఒక కార్యక్రమం తర్వాత ఒక కార్యక్రమం చేసుకుంటూ తెలంగాణ రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం ఏర్పాటు దిశగా కాంగ్రెస్ పార్టీ దూసుకుపోతుందని తెలిపారు. నిరుద్యోగులకు ఉపాధి కల్పన, ఉద్యోగ కల్పన క్యాలెండర్ విడుదల వంటి కార్యక్రమాలు రానున్న రోజుల్లో నెరవేర్చబోతున్నట్లు స్పష్టం చేశారు. రైతు రుణమాఫీకి శ్రమించిన ప్రతి ఒక్క ప్రజా ప్రతినిధికి కృతజ్ఞతలు తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో వీరితో పాటు జిల్లా మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు దొబ్బల సౌజన్య, జిల్లా సేవాదళ్ అధ్యక్షులు సయ్యద్ గౌస్, జిల్లా మైనారిటీ అధ్యక్షులు సయ్యద్ ముజాహిద్ హుస్సేన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు మూడుముంతల గంగరాజు యాదవ్, తాళ్లూరి హనుమంతరావు, బెడద సత్యనారాయణ,%వీస్¯% పాషా, గజ్జి సూర్యనారాయణ, బాణాల లక్ష్మణ్,ప్రతిభారెడ్డి, జ్యోతి, భవాని, పర్వత శ్రీను, బీరెడ్డీ రమేష్, కిలారి అనిల్,ఏలూరి రవికుమార్, బోజెడ్ల సత్యనారయణ, ముజాహిద్దిన్, వాసీమ్, అశ్వంత్, మునగాల కాంతారావు,భూక్యా సురేష్ నాయక్, బడేమియ, అమరనేని బాబురావు, తదితర నాయకులు పాల్గొన్నారు

## రాజీనామా ఛాలెంజ్ కట్టుబడి ఉన్న హరీష్ రావు



**తెలంగాణ సాహితి న్యూస్ ప్రతినిధి జూలై19//:** ఆగస్ట్ 15లోపు రైతు రుణమాఫీ హామీని అమలు చేస్తే హరీష్ రావు రాజీనామా చేస్తానని ఛాలెంజ్ విసిరారని, ఆ సంగతేంటో ముందు చెప్పాలని సోషల్ మీడియాలో కాంగ్రెస్ హడావిడి చేస్తోంది.రైతు రుణమాఫీని ముందుగానే కాంగ్రెస్ ప్రభుత్వం అమలు చేస్తోందని, తమ చిత్తశుద్ధి నిరూపించుకుంటోందని, హరీష్ రావు రాజీనామా చేసి తన మాట నిలబెట్టుకోవాలని కాంగ్రెస్ నేతలు అంటున్నారు. ఈ ప్రశ్నలకు హరీష్ తాజాగా సమాధానమిచ్చారు. తానిప్పటికీ రాజీనామా ఛాలెంజ్ కి కట్టుబడి ఉన్నానని, అయితే తాను చెప్పినట్టుగా కాంగ్రెస్ అన్ని హామీలు అమలు చేయాలన్నారు. ఎన్నికల వేళ కాంగ్రెస్ మేనిఫెస్టోలో పెట్టిన ఆరు గ్యారెంటీలతోపాటు 13 హామీలను కూడా అమలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు హరీష్ రావు. రైతు రుణమాఫీ సహా, అధికారంలోకి వస్తే 100 రోజుల్లోగా అమలు చేస్తామన్న హామీలన్నిటినీ నెరవేరిస్తే తాను తప్పకుండా రాజీనామా చేస్తానన్నారు హరీష్ రావు. ఆగస్ట్-15లోపు రుణమాఫీ పూర్తి చేయాలని, దానితోపాటు ఆరు గ్యారెంటీలు, 13 హామీలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. తనకు పదవి ముఖ్యం కాదని, తన పదవి పోయినా ప్రజలకు న్యాయం జరిగితే అదే సంతోషమని అన్నారు హరీష్ రావు.తన ఛాలెంజ్ స్వీకరించి అయినా కాంగ్రెస్ ప్రభుత్వం హామీలు అమలు చేస్తే చాలన్నారు. కేవలం రైతు రుణమాఫీపైనే తాను మాట్లాడలేదని, హామీలన్నీ అమలు చేస్తేనే రాజీనామా అని చెప్పానని గుర్తు చేశారు

## పెదవాగు వరద ఉధృతిలో చిక్కిన వారి నుంచి రక్షించమని సందేశం



**తెలంగాణ సాహితి జూలై19 భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో//** రాగా తక్షణమే సీఎం ప్రత్యేక కార్యదర్శి శేషాద్రి మరియు ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతి కుమారి తో మాట్లాడి హెలి కాప్టర్ సాయంతో కాపాడాలని కోరగా వారు తక్షణమే స్పందించి హైదరాబాద్ నుంచి హెలికాప్టర్ రావడానికి సమయం పడుతుందనే ఉద్దేశ్యంతో ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ తో మాట్లాడి తక్షణమే హెలి కాప్టర్ ఏలూరు నుంచి వచ్చే విధంగా తగిన చర్యలు తీసుకోవడం జరిగింది.అదే విధంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ ఎస్పీ లతో మాట్లాడి ఘటనా స్థలికి తక్షణమే వెళ్లి ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందాలతో, హెలి కాప్టర్ తో సహాయ చర్యలు పర్యవేక్షించి కాపాడాల్సిందిగా మంత్రి తుమ్మల ఆదేశించారు. పెదవాగు ప్రాజెక్ట్ గేట్లు సాంకేతిక లోపంతో మొరాయించడంతో కట్ట పై నుంచి వరద నీరు పోటేత్తడం తో కట్ట తెగకుండా ఇసుక బస్తాలతో పటిష్ట పరచాలని ఇరిగేషన్ చీఫ్ ఇంజనీర్ కు ఆదేశాలు జారీ చేశారు మంత్రి తుమ్మల .పెదవాగు ప్రాజెక్ట్ పరిధిలో గల లోతట్టు గ్రామాల ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు పోలీస్ మరియు రెవిన్యూ యంత్రాగం కు ఆదేశాలు జారీ చేసారు.భాదితులు ప్రాణాలను రక్షించిన ఎన్.డి.ఆర్.ఎఫ్ బృందానికి పోలీస్ వారికి కృతజ్ఞతలు తెలిపారు మంత్రి తుమ్మల

## నీతులు చెప్పే లక్ష నాలుకలు కన్న సాయం చేసే ఒక్క చెయ్యి మిన్న:నిడమానూరు వంశీకృష్ణ

**తెలంగాణ సాహితి జూలై19 మధిర మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో//** ఆశజ్యోతి ఫౌండేషన్ ద్వారా మధిర మండల పరిధిలోని చిలుకూరు ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులకు అవసరమైన 140 బ్యాగ్స్, రాత పుస్తకాలను ఫౌండేషన్ డైరెక్టర్ గంటా నందకుమార్ చేతుల మీదుగా పంపిణీ చేశారు .పాఠశాలప్రధానోపాధ్యాయురాలు ప్రమీల అధ్యక్షులు జరిగిన ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ నాయకులు నిడమానూరు వంశీకృష్ణ మాట్లాడుతూ నీతులు చెప్పే లక్ష నాలుకల కన్నా సాయం చేసే ఒక్క చెయ్యి మిన్న అని తెలిపారు. ఆశ జ్యోతి ఫౌండేషన్ వారి సేవలు ఎల్లలు దాటి పనిచేస్తున్నాయని, గ్రామంలో వారు చేసిన దాతృత్వానికి విద్యార్థిని విద్యార్థులతో పాటు చిలుకూరు గ్రామం ఎప్పటికీ ఋణపడి ఉంటుందని, సందర్భంగా వారందరి తరఫున ఆశా ఫౌండేషన్ వారికి ప్రత్యేక




కృతజ్ఞతలు తెలియజేశారు. ఈకార్యక్రమంలో వాసిరెడ్డి రామ్మోహన్ రావు తోపాటు ఉపాధ్యాయులు సుధాకర్, కళావతి, భూలక్ష్మి, అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షులు పల్లె కంటి సువర్ణ, గ్రామ పెద్దలు రావిరాల సత్యనారాయణ, రావిరాల వీరాంజనేయులు, పాముల కోటయ్య, చాపలమడుగు రాజారావు, మంద నాగేశ్వరరావు, గ్రామ దీపికలు తదితరులు పాల్గొన్నారు.

